విజ్ఞాన్స్‌కు సీఎస్ఐఆర్ ప్రాజెక్టు మంజూరు

విశాలాంధ్ర-గుంటూరు : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ దేవునూరి నాగరాజుకి న్యూఢిల్లీలో గల సీఎస్ఐఆర్(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) నుంచి రూ.21 లక్షల విలువ గల ప్రాజెక్టు మంజూరైందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'సిక్స్-ఫోల్డ్ ఎఫికసీ ఆఫ్ ప్రోలైన్ యాంకర్డ్ మెల్లిటిక్ యాసిడ్ ఆర్గనోక్యాటలిస్ట్స్ : ఏ యూనిక్ అప్రోచ్ ఫర్ సస్టేనబుల్ అసిమెట్రిక్ క్యాటాలిసిస్' అనే అంశంపై పరిశోధనకు గాను రాబోయే 3 సంవత్సరాలకు ప్రాజెక్ట్ గ్రాంటు మంజూరైందన్నారు. సీఎస్ఐఆర్ ప్రాజెక్ట్ గ్రాంట్ సాధించిన ప్రొఫెసర్ దేవునూరి నాగరాజును విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అభినందించారు.

అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా వంతెన

విశాలాంధ్ర-చేబ్రోలు: అసాంఘిక కార్యకలాపాలకు కొమ్మమూరు కాలువ వంతెన అడ్డగా మారింది. చేబ్రోలు పట్టణ శివారులో ఉన్న కొమ్మమూరు కాలువ వంతెన వద్ద నిత్యం మద్యం ప్రియులకు అడ్డగా మారింది. నిత్యం పొలాలకు వెళ్లి వచ్చే రైతులు, రైతు కూలీలు ఈ మద్యం బాబులతో భయాందోళన చెందుతున్నామని ఆరోపిస్తున్నారు. ఒక పక్కన ప్రభుత్వం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పుతున్నారే కానీ ఎక్కడా అమలు చేయటం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. కొమ్మమూరు కాలువ వద్ద వడ్లమూడి డొక్క రోడ్డులో, జీబీసీ రోడ్డులోని సినిమాహాల్ దాటిన తరువాత, అగ్రిగోల్డ్ స్థలాలలో నిత్యం వందల మంది మందుబాబులు విరంగం చేస్తున్నారు. దీంతో ఆమార్గలలో వెళ్లే ప్రయాణికులు భయపడుతున్నామని పేర్కొంటున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ఈ మందుబాబులతో వస్తుందోనని వారు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

గురూజీ పోలేరు వర్ధంతి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురూజీ పోలేరు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వర రావు మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో ఎన్నో ఆశ్రమాలను సందర్శించి గురుతత్వాన్ని పొందారన్నారు. ఈ సందర్భంగా 100 మంది పేదలకు అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సోమేపల్లి వీరాంజనేయులు, షేక్ మీరా సాహెబ్, వీరా రావు, చేబ్రోలు శ్రీనివాసరావు, చక్క చెన్నయ్య, పలువురు శిష్యులు పాల్గొన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కొల్లిపర : అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందు వలన కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామప్రజలకు అంటు వ్యాధులపై అవగాహన కలిగించాలని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తూ నీటి నిల్వల్లేకుండా చూడాలని, నీటినిల్వలలో ఎబేట్ కాని, మడ్డి ఆయిల్ కాని పిచికారి చేయించాలని, దోమలు నిర్మూలించే ప్రక్రియలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో సమాజ ఆరోగ్యాధికారిణి దాసర స్వరూపరాణి, ఆరోగ్య విస్తరణాధికారి వంగరబుజ్జి బాబు, తుమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే గర్వకారణంగా ఇస్రో

విశాలాంధ్ర-గుంటూరు : ఇస్రో సంస్థ దేశానికే గర్వకారణంగా నిలిచిందని చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం(షార్) నుంచి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రవేశపెట్టినందుకు శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ మధ్య కాలంలో శ్రీహరి కోటను దర్శించి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్‌ను ప్రత్యక్షంగా చూసే భాగ్యం కలిగిందని అన్నారు.

యువ కమ్యూనిస్టులకు 'నాగళ్ళ' ఆదర్శనీయం

శత జయంతి వేడుకల్లో జంగాల

విశాలాంధ్ర-మంగళగిరి : యువ కమ్యూనిస్టులు నాగళ్ళ రామకృష్ణయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెద్దవడ్లపూడిలో సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, అమరజీవి సీపీఐ ఏరియా సమితి మాజీ కార్యదర్శి నాగళ్ళ రామకృష్ణయ్య శత జయంతిని శుక్రవారం సీపీఐ శాఖ కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పెద్దవడ్లపూడిలోని రైల్ గేట్ సెంటర్‌లో, పంచాయతీ సెంటర్‌లో కామ్రేడ్ నాగళ్ళ రామకృష్ణయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్దవడ్లపూడి బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో కేక్ కట్ చేశారు. జంగాల మాట్లాడుతూ ఉత్తమ సర్పంచ్‌గా మంగళగిరి రూరల్ మండలి సమితి ఉపాధ్యక్షుడిగా, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శిగా, గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శిగా, రాష్ట్ర పార్టీ సమితి సభ్యుడుగా అనేక బాధ్యతలు నిర్వర్తించారన్నారు. భూమి ఉన్నంతవరకు నిలబడే పార్టీ కమ్యూనిస్టు అన్నారు. నేడు రాజకీయం వికృత అవతారం దాల్చి రకరకాల రంగులు మార్చుకున్న దశలో ఒకే పార్టీలో యుక్త వయసు నుంచి సుమారు 58 సంవత్సరాల పాటు కమ్యూనిస్టు పార్టీ నీడలో నాయకత్వ స్థాయిలో నాగళ్ళ ఉన్నారంటే కీర్తించవలసిన విషయమని అన్నారు. ఇతర రాజకీయ నాయకులు నాగళ్ళ రామకృష్ణ జీవిత విశేషాలను చూసి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే యువ కమ్యూనిస్టులు నాగళ్ళ రామకృష్ణయ్య స్ఫూర్తితో రాష్ట్రంలో జరుగుతున్న అరాచకపు పాలనకు వ్యతిరేకంగా, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా మోదీ పాలనలో రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తిందామంటే తిండి లేదు కొందామంటే కొరివైపోతున్న ఇటువంటి పరిస్థితులలో నాగళ్ళ రామకృష్ణయ్య శత జయంతి సందర్భంగా దీక్ష పూనుతున్నామని అన్నారు. మంగళగిరి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ నాగళ్ళ రామకృష్ణయ్య శత జయంతి ఉత్సవాలను పెద్దవడ్లపూడిలో కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారన్నారు. రామకృష్ణయ్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నిత్య కృషీవలుడన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ఏదైనా సమస్య ఉందంటే ఆ సమస్య పూర్తయ్యే వరకు అక్కడే కంకణం కట్టుకొని కూర్చొని చేయించుకున్న వ్యక్తి అని కొనియాడారు. పార్టీ కోసం ఎంతో కృషి చేశారని, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు తెచ్చుకున్న రామకృష్ణని చూసి ఇతర రాజకీయ నాయకులు ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. పెద్దపెద్ద అధికారులను సైతం మెడలు వంచి ప్రజా సమస్యలను తీర్చే వరకు నిరంతరం ప్రజా పోరాటం చేసేవారని కొనియాడారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా పరిష్కరించే వరకు పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధుడు నాగళ్ళ రామకృష్ణయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శత జయంతి కార్యక్రమంలో జాలాది జాన్ బాబు, పంతగాని మరియదాసు, జవ్వాది సాంబశివరావు, గోహార్ జానీ, ఎస్‌కే జాన్ సైదా, రాజారావు, కరీముల్లా, కృష్ణ, లక్ష్మీనారాయణ, దాసరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం నిర్ణయంపై అర్చకుల హర్షం

విశాలాంధ్ర-తాడేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలోని దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయ అర్చకులకు వరాలు కురిపించటంపై ప్రధాన ఆలయాల అర్చకులు హర్షం వ్యక్తం చేశారు. తాడేపల్లి సీతానగరంలోని రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ కార్యాలయంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, కసాపురం నెట్టికంగి ఆంజనేయ స్వామివారి దేవస్థానం, రాజరాజేశ్వరీ దేవస్థానం, సీతానగరం ఆంజనేయస్వామి దేవస్థానంతో పాటు వివిధ ఆలయాలకు చెందిన అర్చకులతో శుక్రవారం సమావేశం జరిగింది. దేవదాయ శాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపేందుకు ఈ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులందరూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై ప్రశంసలు కురిపించారు. అర్చక వ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలతో అర్చకులకు కొత్త ఊపిరి ఇచ్చినట్లు అయిందని నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం ఉప ప్రధానార్చకులు కె.రాఘవాచార్యులు హర్షం వ్యక్తం చేశారు. అర్చకుల జీతాలు పెంచటంతో పాటు ఎంతోకాలంగా పరిష్కారం కాని సమస్యలు సైతం ముఖ్యమంత్రి పరిష్కరించటంపై ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజరాజేశ్వర దేవస్థానం అర్చకులు కె.రాధాకృష్ణమూర్తి అర్చకులకు వయోపరిమితి లేకుండా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు. సీతానగరం శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానం అర్చకులు శ్రీనివాసాచార్యులు అర్చకుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం వలన అర్చక కుటుంబాలు రుణపడి ఉంటాయన్నారు. జ్వాలాపురం శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అర్చకుల గురించి తీసుకున్న నిర్ణయాలపై రాష్ట్రంలో అర్చకులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు ముఖ్యమంత్రికి వేద ఆశీర్వాదం చేశారు.

పి.పి.యం.పొటో-1. ఫిరంగిపురం మండలంలోని యర్రగుంట్లపాడు గ్రామంలో సురక్షా ధృవ పత్రాలను లబ్దిదారులకు అందజేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా పొటో కలదు.

జగన్ సేవలు చరిత్రాత్మకం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న సేవలు చరిత్రాత్మకమని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. జగనన్న సురక్షా కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని యర్రగుంట్లపాడు, మేరికపూడి గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్షా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనేదేనన్నారు. మేరికపూడి గ్రామంలో వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. అనంతరం యర్రగుంట్లపాడు గ్రామంలో నిర్వహించిన సురక్షా కార్యక్రమంలో లబ్దిదారులకు వివిధ రకాల ధృవ పత్రాలను హెనీ క్రిస్టీనా అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసి దాసరి కత్తిరేణమ్మ, వైస్ ఎంపిపి గుమ్మడి చంద్రం, మార్పుల శివరామిరెడ్డి, అంజిరెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మున్నంగి సుధాకర్‌రెడ్డి, ఎంపిడివో దాసరి అనురాధ, తహశీల్దార్ డి.పద్మనాభుడు, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు కేశవ, శివనాగ మల్లేశ్వరి, మస్తాన్‌వలి, ఆనంద్, స్వాములు, నాయకులు వెంకటరామిరెడ్డి, బ్రహ్మారెడ్డి, జొన్నలగడ్డ ప్రసాదు, చల్లా వెంకటరెడ్డి, షేక్.ఖాజావలి, చిన్న సుభానీ, జొన్నలగడ్డ రాంబాబు, నాగిరెడ్డి, నరేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటరావు, విష్ణువర్ధన్‌రావు, గృహ సారథులు, సచివాలయాల సిబ్బంది.తదితరల నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ లబ్ధి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా వార్డు సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తూర్పు నియోజకవర్గంలోని పొత్తూరివారితోట, పాల హాస్పిటల్, బ్రాడీపేట, జేకేజీ కాలేజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరిగింది. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న వారికి దృత పత్రాలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అందాలంటే ఎంతో వ్యయ ప్రయాసాలతో కూడుకునేదని, కానీ ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. అవినీతికి తావు లేకుండా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్ర బాబు, షేక్.సజీల, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, కార్పొరేటర్లు ఖాజా మొహిద్దీన్ చిష్టి, ఈచంపాటి వెంకట కృష్ణ, యాట్ల రవి, జీఎంసీ అదనపు కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, తూర్పు తహశీల్దార్ నగేష్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల ఫిర్యాదులకు ప్రాధాన్యం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజా ప్రతినిధుల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలకు ప్రాధాన్యం ఇచ్చి పరిష్కరించాల్సిన బాధ్యత విభాగాధిపతులదేనని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధితోని పలువురు కార్పొరేటర్లు వారి డివిజన్‌లోని అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేటర్ల నుండి అందే అర్జీలు, ఫిర్యాదులు, ప్రతిపాదనలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, తదుపరి చర్యలు కూడా వారికి తెలిపేలా అధికారులను ఆదేశించారు.

పేదలకు బియ్యం పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి, నందులపేట, సీనీసిటిజన్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హుడా చైర్మన్ అబ్బాస్ అలిఖాన్ పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మానవుడు శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రగతి సాధించినా సాటి మనిషిని పట్టించుకోవడం లేదని అన్నారు. మానవతా దృక్పథంతో కులమత లింగ విభేదాలు లేకుండా అన్ని వర్గాలను ఆదరించడం హుడా లక్ష్యమని చెప్పారు. సమాజంలోని సాటి మానవుణ్ణి ఆదుకొని అతని కళ్ళల్లో ఆనందం నింపడమే తమ సంస్థ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో జమాయతె ఇమామే మజ్లిస్ కమిటి అధ్యక్షులు ఫరీద్ మాట్లాడుతూ హుడా తన సేవా కార్యక్రమాలతో రాష్ట్రంలో ఎంతో ఖ్యాతి ఘడించిందని ఆ సంస్థ అధిపతి అబ్బాస్ అలి తెనాలిలోని పేద బడుగు వర్గాల ప్రజలకు ఆసరా ఉండటం ముదావాహమని తాము వారి కార్యక్రమాలకు స్వాగతిస్తామన్నారు. కార్యక్రమంలో దాదాపు 350 మంది యస్‌సి, యస్‌టి, బిసి మైనారిటీలకు 5కేజీల బియ్యం పంపిణీ చేశారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

కేఎల్‌యూలో సీఎస్ఆర్ జయంతి

విశాలాంధ్ర-తాడేపల్లి : రంగస్థల, సినీవినీలాకాశంలో నటుడిగా తెలుగువారి మనస్సులలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న చిలకలపూడి సీతారామాంజనేయులు (సీఎస్ఆర్) 116వ జయంతిని కేఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్(సాక్) సహకారంతో తాము ఈ కార్యక్రమాన్ని తలపెట్టమంటూ హాబీక్లబ్ ప్రొఫెసర్ ఇంచార్జి డాక్టర్ ఆర్.సుభాకర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్ఆర్ నేటితరం నటీనటులకు ఆదర్శమన్నారు. అభినయ క్లబ్ నట శిక్షకులు వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ పాచికలతో పాండవులను అడవులకు పంపిన దృశ్యాన్ని తలచుకోగానే కళ్లముందు కదలాడే వ్యక్తి సీఎస్ఆర్ మాత్రమే అని గుర్తుచేశారు. విద్యార్థులకు నట శిక్షకులు వి.గోపాలకృష్ణమూర్తి నట శిక్షణపైన ఒక రోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతురావు, సాక్ డైరెక్టర్ పి.సాయివిజయ్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రి వైద్యులకు, వైద్య సిబ్బందికి కనీస సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఏపీ ఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలన చేశారు. 24గంటల లేబరేటరీని సందర్శించారు. ఆ గదిలో రెండు పడకలు ఉండటాన్ని గమనించి అక్కడ నుంచి ఒకటి తొలగించారు. మైనర్ ఓటీలో ఉపయోగం లేని బల్లలను కూడా వర్క్‌షాపుకు తరలించారు. అలాగే కాజువాలిటీలో రెండు మృత దేహాలు గంటల తరబడి ఉండటాన్ని ఆయన సిబ్బందిపై ఆగ్రహించారు. అదేవిధంగా కాజువాలిటీలో వైద్యులకు, నర్సింగ్ సిబ్బందికి సరైన సౌకర్యాలు లేకపోవడాన్ని ఆయన గుర్తించారు. వివిధ గదుల్లో 10కి పైగా టాయిలెట్స్ సౌకర్యాలను కల్పించాలని ఏపీ ఎంఎస్ఐడీసీ అధికారులకు ఆయన ఆదేశించారు. న్యూరాలజీ విభాగాన్ని సందర్శించి అక్కడున్న పరిశుభ్రత, వైద్యులు అందుబా టులో ఉండటంపై డాక్టర్ సుందరాచారిని అభినందించారు. ఈ విభాగంలో 5సంవత్సరాల నుంచి పని చేస్తున్న నలుగురు సిబ్బందికి శానిటేషన్ వర్కర్లుగా తీసుకోవాలని ఆదేశించారు. సివిల్ సర్జన్, ఆర్ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ఎస్ శ్రీనివాస ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, శామినా బేగం తదితరులు ఉన్నారు.

చంద్రయాన్ విజయాన్ని కాంక్షిస్తూ పూజలు

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీహరికోట నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్న చంద్రయాన్-3 విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం మంగళగిరి ఐబీఎస్ ప్రెస్ క్లబ్ సభ్యులు నగరంలోని శ్రీలక్ష్మీ నరసింహుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో ఇస్రో ఇప్పటికే ఎన్నో ప్రయోగాలు చేసి ప్రపంచంలోనే ఎంతో గుర్తింపు పొంది నేడు చంద్రయాన్-3 ప్రయోగాన్ని చేస్తున్న తరుణంలో ప్రయోగం విజయవంతమై భారతదేశ కీర్తిని ప్రపంచం నలుమూలలకు ఇనుమడింపచేయాలని అన్నారు. తిరుమలశెట్టి శ్రీనివాసరావు, విడేల వాసు, బందారు సాంబశివరావు, ఆరేపల్లి రాజు, సాయి, నాగిరెడ్డి, నాయుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొండపై మొక్కలు నాటే ప్రదేశం పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి కొండపైన గండాలయ స్వామివారి వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్కే శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా జామ, మర్రి, జువ్వి, రావి, సీతాఫలం, రామాఫలం వంటి 200 రకాలు మొక్కలు తెప్పించారు. కొండపైన మొక్కల నాటడానికి అనుకూలంగా గుంతలు తీసి, డ్రిప్పు పైపులు ఏర్పాటు చేశారు. సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే చేతుల మీదగా ప్రారంభించనున్నారు. కొండపైన ఆహ్లాదకర వాతావరణంలో భక్తులు సేదతీరేందుకు అనువుగా, పక్షులకు, కోతులకు సైతం ఆహారం అందుబాటులో ఉండేలాగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కొండపైన జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై దేవాలయ అధికారులకు ఎమ్మెల్యే ఆర్కే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను పరామర్శించిన చంద్రబాబు

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన పెద్ద మనసును చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు మహిళలకు చంద్రబాబు తన కాన్వాయ్‌లోని డాక్టర్‌తో చికిత్స చేయించారు. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసం నుంచి మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో వాహనంపై నుంచి పడిపోయి గాయాలతో బాధపడుతుండటాన్ని గమనించారు. వెంటనే ఆయన కాన్వాయ్ ఆపించి కిందకి దిగి వారిని పరామర్శించారు. వెంటనే తన కాన్వాయ్‌లో ఉన్న డాక్టర్‌ను పిలిపించి చికిత్స చేయించారు. అనంతరం వారికి కావాల్సిన మందులను అందజేయాల్సిందిగా సిబ్బందిని చంద్రబాబు ఆదేశించి ఆయన పార్టీ ఆఫీసుకు బయల్దేరి వెళ్లిపోయారు.

మహాశక్తి చైతన్య రథం ప్రారంభించిన లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఎమ్మెస్సెస్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం మహాశక్తి చైతన్య రథంను ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుమహిళ విభాగం ఆధ్వర్యంలో 50 రోజుల పాటు మహాశక్తి పథకాలైన ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు గురించి చైతన్య రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-తాడికొండ : స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో అత్తోట దీప్తి శుక్రవారం తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

4న పెన్షనర్ల సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెనాలి యూనిట్ సర్వసభ్య సమావేశం ఆగష్టు 4వ తేదీన సాయంత్రం 4 గం॥లకు దేవభక్తుని బాపేశ్వర రావు మెమోరియల్ హాలులో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి బొమ్మదేవ వెంకటేశ్వరరావు తెలిపారు.

ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచాలి

విశాలాంధ్ర-గుంటూరు : నగర బండ్ల బజారులో పనిచేస్తున్న ముఠా కార్మికులకు కూలి రేట్ల పెంపుదల అగ్రిమెంట్ విషయంలో అసోసియేషన్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంభించడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హమాలీ ముఠా ఫెడరేషన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నగర ముఠా కార్మిక సంఘం కార్యాలయం రేగుల రాఘవయ్య భవన్‌లో శుక్రవారం జరిగిన బండ్ల బజారు ముఠా కార్మిక సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన చల్లా చిన ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ముఠా కార్మికులుగా సేవలందిస్తున్న ముఠా కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు కూలీ రేట్ల అగ్రిమెంట్ జరుగుతుందని, గత అగ్రిమెంట్ పూర్తి అయి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి కూలీ రేట్లు పెంపుదల చేయడంలో యాజమాన్యం మీనమేషాలు లెక్కించడం ముఠా కార్మికుల ఆగ్రహానికి యాజమాన్యం బలికాక తప్పదని ఏఐటీయూసీ నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్ బాబు హెచ్చరించారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ కూలి రేట్ల పెంపుదల విషయం యాజమాన్యం ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని అన్నారు. అగ్రిమెంట్ పూర్తి అయి రెండు సంవత్సరాలు అయినప్పటికి కూలీ రేట్ల పెంపుదల జరుగకపోవడంతో కార్మికవర్గం సమ్మె చేయడానికి సిద్ధంగా ఉందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఆకటి అరుణ్‌కుమార్, బండ్ల బజారు ముఠా కార్మిక సంఘం నాయకులు పోనుగోటి వెంకటరెడ్డి, ముసల లక్ష్మయ్య, ఎ.ఆంజనేయులు, దోర్నాల సోమిరెడ్డి, పడిగపాటి వెంకటేశ్వరెడ్డి, పి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూలీ రేట్ల పెంపుదల తక్షణమే చేపట్టకపోతే కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని సమావేశం తీర్మానం చేసింది.

మెస్ చార్జీలు పెంచకుంటే కార్యాలయాన్ని ముట్టడిస్తాం

యూనియన్ నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర-గుంటూరు : 'జగనన్న గోరుముద్ద' మెస్ చార్జీలు పెంచకపోతే మిడ్ డే మీల్ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు హెచ్చరించారు. రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల నిత్యావసర వస్తువుల పెరుగుదలతో కార్మికులకు పెనుభా రంగా ఈ పథకం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ పథకాన్ని కొనసాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకానికి మెస్ చార్జీలు పెంపుదల చేసి కార్మి కుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలోని పలు ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం పరిశీలించిన నాయ కులు కార్మికులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి కార్మికులకు ఒక్క రూపాయి ఈ ప్రభుత్వంలో వేతనాలు పెరగలేదని, 2019 ఫిబ్రవరిలో పెరిగిన వేతనాలనే ఈ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచకుండా జగనన్న గోరు ముద్ద పథకంతో రకరకాల వంటలు విద్యార్థులకు వడ్డించా లంటే ఏ విధంగా సాధ్యమవుతుందన్నారు. దీనికి తగ్గట్టుగా మెస్ ఛార్జీలు పెంచకపోవడం వల్ల కార్మికులపై తీవ్ర భారం పడుతుందని మహిళా కార్మికులు అనేక ఇబ్బందులకు గుర వుతూ ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని, గ్రామీణ ప్రాంతా ల్లో రాజకీయ నాయకులు, అధికారుల ఒత్తిడి తట్టుకోలేక మానసిక ఆందోళనలో మహిళా కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. వంట సామాగ్రి, వంటగ్యాస్ ఉచితంగా ఇవ్వాలని, పెరిగిన కూరగాయలు, నిత్యవసర వస్తువులు ప్రభుత్వమే పాఠశాలలకు అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచించి 'జగనన్న గోరుముద్ద' పథకానికి మెస్ చార్జీలు పెంచి, కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మిడ్ డే మీల్ రాష్ట్ర కార్యాలయం దగ్గర ఆందోళనకు సిద్ధపడతామని వారు హెచ్చరించారు.

CHANGE OF NAME

I, SHAIK MABUSUBANI, (Old Name) S/o. Allabaksh Shaik, R/o. D.No. 9-123/4, Besides S.C. Hostel, Penumaka, Guntur Dist., - 522 501, A.P. I, declare that I, have changed my name as **SHAIK MABUSUBHANI** (New Name). Hereafter my name is known and called as **SHAIK MABUSUBHANI.**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, ఏ.టి. అగ్రహారం 2వ లైను, డోరు నెం.26-28-276రు కాపురస్తులు లేటు ముళ్ళపూడి సుబ్రహ్మణ్య శాస్త్రి గారి కుమారుడు **ముళ్ళపూడి రాజశేఖర శర్మ** గారి నంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

నా క్లయింటు పేరిటకు ది.01-06-2005న వారి తల్లిగారైన ముళ్ళపూడి పరమేశ్వరి నుండి గుంటూరు సిటీ, ఏ.టి. అగ్రహారం 2వ లైను, ప్రసన్నాంజనేయ స్వామి గుడి బజారు నల్లపాడు గ్రామ డి.నెం.111/1లో చ.గ.177ల స్థలము, డోరు నెం.26-28-276 గల ఇల్లు దఖలు దస్తావేజు నెం.3350/2005గా నల్లపాడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టరైనది. మొత్తం ఆస్తిలో చ.గ.10.81ల స్థలమును ది.21-06-2019న రోడ్డు వైడెనింగ్ క్రింద గుంటూరు నగరపాలక సంస్థ వారికి అప్పగిస్తూ శెటిల్‌మెంట్ డీడ్‌ను (నెం.3981/2019) నా క్లయింటు రిజిస్టరు చేయుడమైనది. కాగా, సదరు దఖలు దస్తావేజునకు లింకు దస్తావేజులైన ద.నెం. 7046/1992, ద.నెం.295/1992, ద.నెం.516/1992, ద.నెం.3916/1980 ఒరిజినల్స్‌ను ఒక కవరులో పెట్టుకుని ది.01-07-2023న నా క్లయింటు తన ఇంటి నుండి టూవీలర్‌పై గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు ఎదుటి ప్రాంతంలో గల ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు కోసం వెళ్లుచుండగా మార్గ మధ్యలో జారిపడిపోయినవి. సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాక్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలము. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్, కొబాల్డ్‌పేట, గుంటూరు. సెల్ నెం. 93941 55522

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుజిల్లా, తాడేపల్లి(మం), తాడేప ల్లి పట్టణంలో బుర్రముక్కు పోతురెడ్డిగారి కుమారుడు భార్గవరెడ్డి గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, మాక్లయింటు తాతగారు అయిన బుర్రముక్కు పానకాల రెడ్డి గారి కుమారుడు రామిరెడ్డిగారు ది.15-04-2019వ తేదిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి తన తదనంతరము నాక్లయింటుకు సంక్రమించు విధంగా మంచి వ్యక్తముకలిగి మనస్ఫూర్తిగా రిజిస్టరు వీలునామా వ్రాసి మంగళగిరి రిజిస్ట్రరువారి కార్యాలయము నందు రిజిస్టరు చేయించినారు. మాక్లయింటు పేరిట వ్రాసిన వీలునామా బుర్రముక్కు రామిరెడ్డిగారు వ్రాసిన వీలునామా అయివున్నది. ది.15-01-2020వ తేది బుర్రముక్కు రామిరెడ్డిగారు మరణించినారు. బుర్రముక్కు రామిరెడ్డిగారు మరణించిన తదుపరి వీలునామా ప్రకారం షెడ్యూలు దాఖలా ఆస్తి మాక్లయింటుకు సంక్రమించి వారి స్వాధీన అనుభవములో వుండియున్నది. నాక్లయింటు షెడ్యూలు ఆస్తి భూమికి పాసుపుస్తకము, టైటిల్ డీడ్ పొందుటకు మరియు రెవిన్యూ రికార్డులలో 6వ లైను నందు తనపేరు నమోదు చేయించుకొనుటకు తాడేపల్లి తహసీల్దారు కార్యాలయము నందు అర్జీ దాఖలుచేసినారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఎవరికైన ఏవిధమైన ఆక్షేపణలుగాని, క్లెయిములు గాని, అభ్యంతరములు గాని, వున్నయెడల ఈ పేపరు వెలువడిన 7 రోజులలోగా మాకు గాని, మాక్లయింటుకు గాని లిఖిత పూర్వకంగా సంప్రదించగలరు. గడువుతీరిన పిదప వచ్చు అభ్యంతరములు స్వీకరించబడవు.

షెడ్యూలు:గుంటూరు డి॥, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తాడేపల్లి(మం),ఉండవల్లి పంచాయితీ ఏరియాలోని ఉండవల్లి గ్రామ సర్వే నెం. 131రు దాఖలా య.4.30 సెంట్లు మింజుమలె య.0.27 స్థిరాస్తి శేరీ మెరక భూమికి **హద్దులు. తూర్పు:**ఉప్పు వెంకటేశ్వర రావు వగైరాల భూమి హద్దు, **దక్షిణం:** బుర్రముక్కు ప్రదీప్ రెడ్డి లోగడ నీకు దఖలు పరచిన భూమి హద్దు, **పడమర:**తక్కెళ్ళపాటి శివారెడ్డి గారు ఇతరులకు విక్రయించిన భూమి హద్దు, **ఉత్తరం:** శింగంశెట్టి శేషగిరిరావు వగైరాల భూమి హద్దు. ఈహద్దుల మధ్య గల య.0.27 సెంట్లు స్థిరాస్తి శేరీ మెరక భూమి.

ఈమని అశోక్ రెడ్డి, అడ్వకేట్
మంగళగిరి పోస్టు, గుంటూరు జిల్లా, సెల్: 9247768630

లింకు దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం మరియు గ్రామం, గంగమ్మ గుడి ఎదురు బజారు, డోరు నెం.7-323రు కాపురస్తులు **బొల్లా శ్రీనివాసరావు** గారి భార్య **బొల్లా పద్మావతి (సెల్: 94402 63334)** అను నేను నా పేరిటకు రిజిష్టరు కాబడిన **విక్రయ దస్తావేజు నెం.1309/2017**నకు దస్తావేజులలో ఒకటైనటువంటి **ద.నెం.1295/1988 ఒరిజినల్**ను **ది.04-07-2023**న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసునకు దాక్యుమెంటు రైటరు కలిసేందుకు వచ్చి అక్కడి నుండి జిల్లా కోర్టు వద్ద గల ఫొటోస్టాట్ సెంటర్‌కు వెళ్ళచుండగా మార్గమధ్యలో పోయినది. సదరు లింకు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ అయిన చల్లా శివారెడ్డి S/o. వెంకట రెడ్డి R/o. డోర్ నం.4-44, మెయిన్ రోడ్, వై.ఎస్.ఆర్ బొమ్మ వద్ద, నుదురుపాడు గ్రామం, ఫిరంగిపురం(మం),గుంటూరు జిల్లా,A.P. అతను 10-07-2023 వ తేదీన నుదురుపాడు నుండి ఫిరంగిపురం వైపు ప్రయాణిస్తుండగా, అతని అసలు వీలునామా పత్రం పోయింది. అన్ని విధాలా ఆరా తీశారు కానీ, దానిని కనుగొనడంలో విఫలం అయినారు. ఈ పోయిన సదరు పత్రం గుంటూరు జిల్లా ఫిరంగిపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ది.29-09-2011న తేదీన DOC. నెం:18/2011, బుక్ నంబర్ -3లో రిజిస్టర్ చేయబడింది.కనబడకుండాపోయిన ఈ పత్రం ఆధారంగా ఎవరితోనూ ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని లేదా నిర్వహించవద్దని అందరికి దీని ద్వారా తెలియజేయబడింది. ఎవరైనా ఇప్పటికే నిర్వహించి ఉంటే లేదా అమలులో ఉన్నట్లయితే, దయచేసి ప్రకటన పోస్ట్ నుండి 7 రోజులలోపు పైన పేర్కొన్న చిరునామాపై వ్రాతపూర్వకంగా దిగువ సంతకం చేసిన వారికి తెలియజేయండి.

S.A. JAMEER, Advocate
Phirangipuram, Guntur Dt., A.P. Cell: 7382703318

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఘనంగా జీవీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శావల్యాపురం : జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్, పరిటాల రవి విగ్ర హాల వద్ద జీవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మిఠాయిలు, పులిహోర పంపిణీ చేశారు. గడిపూడి విశ్వనాథం, గద్దె మస్తాన్ రావు, గోరింట్ల హను మంతరావు, బొడేపూడి శంకర్, బొల్లా పేరయ్య, దొడ్డ ఏడుకొండలు, ఏగినాటి తిరుపతిరావు, పూరేటి వెంకట్రావు, షేక్ మస్తాన్, నల్లమాటి వెంకటేష్, చెరుకూరి కోటినారాయణ, పాలడుగు సత్యనారాయణ, చెవల వెంకట కృష్ణ, గడిపూడి రామాంజనేయులు, గోనుగుంట్ల ధనుంజయ్ పాల్గొన్నారు.

మంగళగిరి తరలివెళ్లిన మహిళా నేతలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : తెలుగుదేశం పార్టీ కేంద్ర సెంటర్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో చేపట్టిన మహాశక్తి కార్యక్రమానికి పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేట, బెల్లంకొండ, అమరావతి, క్రోసూరు, పెదకూరపాడు మండలాల నుంచి డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ నాయకత్వంలో పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మహిళా మణులు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం మహిళ కార్యదర్శి ఎస్కే ముంతాజు, సరిపూడి కుమారి, గంగినేని లీలావతి, అనుపుకల రాణి, నాగలక్ష్మి, మల్లేశ్వరి, కోటేశ్వరమ్మ, మరియమ్మ, రుతమ్మ పాల్గొన్నారు.

బాలికల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : కుటుంబాలలో బాలికల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వినుకొండ పట్టణ సీఐ ఎస్.సాంబశివరావు తెలిపారు. ఇటీవల పట్టణంలో మైనర్ బాలికల అదృశ్య సంఘటనలు తరచూ జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిపక్వత లేని మైనర్ బాలికలు ఆకర్షణలకు గురై వెళ్లడం జరుగుతుందని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా 14 నుంచి 18 సంవత్సరాలలోపు మైనర్ బాలికలు ఈ మధ్యకాలంలో అదృశ్యం కావడం జరిగిందన్నారు. అయితే తమ దృష్టికి వచ్చిన వారిపై కేసులు నమోదు చేసి వారిని తిరిగి రప్పించడం, సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలల్లో అపరిపక్వ జ్ఞానంతో ఆకర్షణకు లోనవుతున్నారని తెలుస్తుందని అన్నారు. ఇందుకోసం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐ సాంబశివరావు వెల్లడించారు. అలాగే వినుకొండ పట్టణంలో కొనసాగుతున్న మట్కా, బ్రాకెట్ వంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు సీఐ తెలిపారు. పట్టణంలో ఇటీవల పెరిగిన దొంగతనాలపై సాంబశివరావు స్పందించారు. షాపులకు, నివాస గృహాలకు సంబంధించి ఎవరైనా ఊర్లకి వెళ్లే సందర్భంలో పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు తమ సహకారం తీసుకోవచ్చని తెలిపారు. వీటితోపాటు ద్విచక్రవాహన చోరీలకు సంబంధించి మైకు ప్రచారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు సీఐ వివరించారు.

సెల్ ఫోన్ చోరీ

విశాలాంధ్ర-శావల్యాపురం: సెల్ ఫోన్ చోరి అయిన ఘటన మండలంలోని స్థానిక మతుకుమల్లి రోడ్డులోని ఎలక్ట్రిల్ షాపులో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు చిలంకూరి సుదాకర్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 11గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి షాపు వద్దకువచ్చి 120 మీటర్లు వైరు కావాలని అడగగా లోపల వున్న వైరు తీసుకురావాటానికి వెళ్ళగా ఇదే అదునుగా భావించిన వ్యక్తి టేబుల్ పై వున్న తన సెల్ ఫోన్‌ని తీసుకుని అక్కడ నుండి ఉడాయించాడని తెలిపారు. ఈవిషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు.

150 మందికి నేత్ర వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-మాచర్ల : పేద ప్రజలకు వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ సేవలు అభినందనీయమని పట్టణ సీఐ టి.బాలకృష్ణ అన్నారు. సంధ్యాల శాంతిరాం మెడికల్ కాలేజీ సహకారంతో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ మానవుని అవయవాలలో కళ్ళు ప్రధానమైనవి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చూపు లోపించినట్లు అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్ల పరిసర గ్రామాల నుంచి 200 మంది కంటి రోగులు హాజరుకాగా వీరికి వైద్య పరీక్షలు జరిపి 150 మంది ఆపరేషన్‌కు సిఫార్స్ చేశారు. క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, తిరివీది వెంకట నాగేశ్వరరావు. బచ్చు రాజు కుమార్, సత్యనారాయణ, నేరెళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చర్యలు

విశాలాంధ్ర-కారంపూడి : ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా పాఠశాల బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్‌లతో శుక్రవారం ఎస్ఐ ఎం.రామాంజనేయులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్లు ప్రతిఒక్కరూ ఫిటినెస్ ధ్రువీకరణ పత్రం వైద్యఆరోగ్యశాఖ ద్వారా పొంది ఉండాలన్నారు. బస్సులలో విద్యార్థులు, చిన్నారులు ఉంటారని, డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతిఒక్క బస్సుకు తప్పనిసరిగా డ్రైవర్‌తో పాటు క్లీనర్ కూడా ఉండేటట్లు చూసుకోవాలని వారు సూచించారు. స్కూల్ బస్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ప్రతిఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవటం నేరమన్నారు. మితిమీరిన వేగం ప్రమాదానికి కారణమన్నారు. తల్లితండ్రులు మైనర్‌లకు వాహనాలు ఇవ్వొద్దని మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే సంబంధిత తల్లితండ్రులపై కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుశాఖకు సహకరించాలని అన్నారు.

రైతులకు వ్యవసాయాధికారి సూచనలు

విశాలాంధ్ర-గురజాల : జంగమహేశ్వరంలోని రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం మండల వ్యవసాయాధికారి సంధ్యారాణి సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కౌలు రైతులు గిట్టుబాటు ధరను పొందుటకు, పంట నష్టము పొందుటకు కౌలు రైతు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పత్తి పంటలో గులాబి రంగు పురుగు వల్లన నష్టానికి గురిఅవుతున్న రైతులు కొంత భాగాన్ని కంది పంటకు మరలించుట వల్లన మంచి దిగుబడి సాదించి, లాభాలు పొందే అవకాశం ఉందని ఆమె తెలిపారు. అన్ని రైతు భరోసా కేంద్రాలలో యూరియా, డీఏపీ ఎరువులను రైతులకు ముందస్తుగా అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామములో నూతనంగా ప్రారంభించబడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 35 మంది ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చల్లా యఘ్నేశ్వరరెడ్డి, కంజుల వీరారెడ్డి, షేక్ అబ్దుల్ రావూఫ్, మానుకొండ విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమ యోధుడు 'పులుపుల వెంకట శివయ్య'

విశాలాంధ్ర-వినుకొండ: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఉమ్మడి గుంటూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పులుపుల వెంకట శివయ్య 47వ వర్ధంతి సభ వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్ వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమ యోధుడు, వినుకొండ నియోజకవర్గ కమ్యూ నిస్టు ఉద్యమ పితామహుడు అయిన శివయ్య 1952, 1962లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసి ఘనవిజయం సాధించారని ఆనాటి శివయ్య కి ఎలాంటి ఆస్తిపాస్తులు ఒక్క రూపాయి కూడా బ్యాంకు బ్యాలెన్సులు లేవని, కడు పేదరికం అనుభవించారని అన్నారు. దేశంలో సమ సమాజ నిర్మాణం రావాలని పేద ధనిక వర్గాల తేడాలు లేకుండా అందరూ సమా నంగా జీవించాలని, కమ్యూనిజం రావాలని ఆయన కలలు కన్నారని అన్నారు. ఆనాడు ఎన్నికల్లో ఒక రూపాయి ఖర్చు లేకుండా ఒక కమ్యూనిస్టు శాసనస భ్యులుగా విజయం సాధించడం చాలా గొప్ప విషయ మని, దళిత మైనారిటీ వర్గాలు, పేద ప్రజలందరూ ఆయన వెంట నడిచి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈనాడు ఎన్నికలు అంటే విద్యావేత్తలు కాని, మేధావులు కానీ, అసెంబ్లీకి పోటీ చేద్దామని ప్రయత్నించడం కూడా భయపడుతున్నారని, ఎన్నికలంటే ధన ప్రవాహ ప్రహసనంగా మారిపోయిం దని ఒక శాసనసభ్యుడుగా గెలుపు సాధించుటకు 60 నుంచి 100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చిందని, ఇది ప్రజాస్వామ్యానికి పూర్తి విఘాతం కలిగే విధంగా పరిస్థితులుగా మారిపోయాయని, రాజ్యాంగానికి హక్కులకు భంగం కలిగించే పరిస్థితి వచ్చిందని, దేశంలో మతోన్మాదం పెచ్చరిల్లిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పులుపుల వెంకట శివయ్య 1976లో రష్యా వెళ్లి ఆయన మాస్కోలో అక్కడి కమ్యూనిస్టుల పరిపాలన విధానం చూసి మార్క్సిజాన్ని కామ్రేడ్ లెనిన్ అమలులో పెట్టి రష్యాలో కమ్యూనిస్టుల పాలన ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో లెనిన్ గ్రాడ్ లోని లెనిన్ మహాశయుడి భౌతిక కాయాన్ని చూసిన ఆనందంలో అక్కడే అంతిమ శ్వాస విడిచారని అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఆయన అనంతరం కామ్రేడ్ పఠాన్, ఖాసిం ఖాన్, వీరిశెట్టి సీతయ్యల ఆధ్వర్యంలో వినుకొండ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఘన విజయాలు సాధించి, పరిపాలన విధానాన్ని ఆనాటి పరిస్థితుల కనుగుణంగా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించుటలో విజయం సాధించారన్నారు. ఈనాడు అధికారంలో కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న పార్టీలు ఒకరు మతోన్మాదంతో ప్రజల మధ్య వైషమ్యాలు నెలకొల్పుతున్నారని, ప్రజలపై పన్నుల భారాలు మోపుతూ అధిక ధరలతో ప్రజల అల్లాడిపోయే విధంగా చేస్తున్నారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై పన్నుల భారాలు మోపుతూ నిత్యావసర సరుకుల ధరలు పన్నులు, ఆర్టీసి బస్సు చార్జీలు, కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి డూ డూ బసవన్నల మాదిరిగా అధికార, విపక్ష పార్టీలు లొంగిపోయాయని ఇది రాష్ట్రానికి పెను ప్రమాదమని ఆయన విమర్శించారు. మతోన్మాదం

వర్ధంతి సభలో మారుతి

నుండి దేశాన్ని కాపాడాలంటే బిజెపి విధానాలను వ్యతిరేకించాలని లౌకికవాదాన్ని మతసామరస్యాన్ని కాపాడాలని పేద మైనారిటీ వర్గాల ప్రజల రక్షణకై పాటుపడాలని ఆయన అన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద ప్రజల సమస్యలు, భూ పోరాటాల ద్వారా భూముల పంపిణీ ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ, రేషన్ కార్డులు, పెన్షన్లు రానివారికి అవి సాధించుట కోసం పోరాడి అనేక విజయాలు సాధించామని కార్మికులు ఉద్యోగుల హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఇంకా అనేక సమస్యలపై పోరాడుతున్నామని పులుపుల వెంకట శివయ్య , ఖాసింఖాన్ లాంటి వారి ఇంకా అనేకమంది ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి పాటుపడిన యార్లగడ్డ వెంకట శేషయ్య వీరిశెట్టి సీతయ్య, వయ్యకంటి శివప్రసాద్, దూద్ నన్నే, రెడ్డిగూడెం నన్నే, లాలా అహ్మద్, జహురుద్దీన్ ఖాన్, మీరాసా, పెద్ద పకీర్ సాహెబ్, ఇస్మాయిల్ ఖాన్, కంచుమాటి నాసరయ్య, నాట్ సైదా, జంపకానాల సైదా, మహారాజ్, మోటుపల్లి సైదా, ఖతి జాబి, నటరాజ్, ఆవుల మోహన్రావు, బాబావలి, దర్గా మీరావలి ఇంకా కమ్యూనిస్టు అమరుల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో పేద మైనారిటీ దళిత బలహీన వర్గాల ప్రజలు ఎవరైనా ఎలాంటి సమస్యలైన వినుకొండలో కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్‌కు రావొచ్చని వారి సమస్యలను అవి ఎంతవైనా వారికి అండగా నిలబడి మేము పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ సభలో సీపీఐ నాయకులు మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, సీపీఐ మాజీ పట్టణ కార్యదర్శి పఠాన్ లాల్ ఖాన్, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఈపూరు మండల కార్యదర్శి ఊట్ల రామారావు , నూజెండ్ల మండల కార్యదర్శి పవన్ కుమార్, సిపిఐ నాయకులు షేక్ కిషోర్, సోమవరపు దావీదు, ధూపాటి మార్కు, షేక్ మస్తాన్, సత్యానందం, పరమేష్, యోహాను, దారా రమేష్, అబ్బులు, అఖిలు, రమణ, సోదాల సాంబయ్య, రమణయ్య, నలబోతుల శ్రీను తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

వేధింపులకు పాల్పడుతున్న ఉపాధ్యాయులను తొలగించండి..

లేకుంటే మాకు టీసీ ఇవ్వండి...
ఎమ్మెల్యే ఎదుట విద్యార్థుల మొర

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : నిత్యం వేధింపులకు గురిచేస్తూ తమ భవిష్యత్తుతో ఆటలాడుతున్న తెలుగు ఉపాధ్యాయుడు బాబురావు, ఇంగ్లీషు ఉపాధ్యాయుడు లింకన్‌లను తక్షణమే తొలగించి తమకు న్యాయం చేయాలని లేకుంటే టీసీలు ఇవ్వాలని వినుకొండ పట్టణంలోని ఎన్నార్టీ రోడ్డులో గల మహాత్మ జ్యోతి బాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుతో మొరపెట్టుకున్నారు. ఈ పాఠశాలపై గత కొన్ని రోజులుగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న ఆయన శుక్రవారం బీసీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులను ప్రిన్సిపల్ ఛాంబర్‌కు పిలిపించి మీడియా సమక్షంలో వారిని విచారించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తెలుగు, ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులపై విద్యార్థులు వెల్లడించిన ఆరోపణలను విని ఎమ్మెల్యే బొల్లా షాక్‌కు గురయ్యారు. విద్యార్థులు మాట్లాడుతూ బాబురావు, లింకన్ అనే తెలుగు ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వారిద్దరూ మిగిలిన ఉపాధ్యాయులతో నిత్యం ఘర్షణలకు దిగుతారని తమకు పాఠాలు చెప్పకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారని అన్నారు. ఈ నెలలో వారు ఒక్కరోజైనా సరిగ్గా పాఠాలు చెప్పలేదన్నారు. వాడు చెప్పిన పాఠాలు అర్థం కావడం లేదంటే గైడ్లు కొనుక్కొని చదువుకోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసే వారన్నారు. తమ తల్లి దండ్రులను పిలిపించి గైడ్లు కొనిపించాల్సిందిగా పలు మార్లు ఆదేశించారని అన్నారు. అలాగే పదవ తరగతి పరీక్షలను ఓపెన్ యూనివర్సిటీ ద్వారా రాసుకోమంటూ సలహాలు ఇచ్చారని విద్యార్థులు ఆరోపించారు. గైడ్స్ కొని చదువుకోవడం, ఓపెన్ టెన్త్ ద్వారా పరీక్షలు వ్రాయాలనుకుంటే ఈ ఉపాధ్యాయులకు ప్రభుత్వం జీతాలు ఎందుకు ఇస్తుందంటూ విద్యార్థులు ఎమ్మెల్యే వద్ద ప్రశ్నించారు. ఇద్దరు ఉపాధ్యాయుల వ్యవహార శైలిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గత కొన్ని రోజుల క్రితం సొసైటీ కార్యాలయం నుంచి విచారణ నిమిత్తం వచ్చిన ఓ అధికారికి తాము లింకన్, బాబురావు ఉపాధ్యాయులతో పాటు కొందరు గురించి ఫిర్యాదు చేశామని దీంతో కక్ష కట్టిన రోజు తమను వేధిస్తున్నారని విద్యార్థులు వాపోయారు. గురువారం రాత్రి 10 గంటల సమయంలో ఇంగ్లీషు ఉపాధ్యాయుడు లింకన్ ఏదో రాసుకొని వచ్చి సంతకాలు పెట్టాల్సిందిగా తమను బెదిరిం చాదని, బలవంతంగా తమ చేత సంతకాలు పెట్టించి తీసుకెళ్లారని అయితే అందులో ఏమి రాసుకున్నారు. తమకు తెలియదని ఈ విషయమై ఆందోళన కలిగిస్తుందంటూ విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అలాగే గత మార్చి నెలలో జరిగిన తొమ్మిదవ తరగతి పరీక్షల తెలుగు పేపర్లను బాబురావు ఉపాధ్యాయుడు ఆరవ తరగతి పిల్లల చేత దిద్దించి అక్రమాలకు పాల్పడ్డాడని, దీంతో గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య ఘర్షణలకు దారితీసిందని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విచారణపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇన్ని జరుగుతుంటే మీరేం చేస్తున్నారంటూ ప్రిన్సిపాల్ ప్రసాద్‌ను నిలదీశారు. దీంతో తనకు ఏమీ తెలియదు అంటూ ప్రిన్సిపల్ బుకాయించడంతో మండిపడ్డారు. ఈ ఆగడాలకు పాల్పడుతున్న ఉపాధ్యాయులను తమ వద్దకు ప్రవేశపెట్టమని అడగడంతో వారు ఇంటికి వెళ్ళారంటూ ఒకసారి హాస్పిటల్‌కి వెళ్ళారంటే మరోసారి పొంతన లేని సమాధానం వచ్చింది దీంతో చేసేదిలేక శాసనసభ్యుడు జిల్లా కలెక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఈ పాఠశాలలో జరుగుతున్న అక్రమాలు, ఆగడాల గూర్చి తక్షణం విచారణ చేపట్టాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ప్రసాద్, వైసీపీ నాయకులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం: జీవి

విశాలాంధ్ర-వినుకొండ: జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. వినుకొండ పట్టణ ప్రజలకు ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి వేలాదిగా తరలివచ్చారు. జీవి ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో శివశక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత 20 ఏళ్లగా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. తన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ వైద్య పరీక్షల అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు. తొలుత కేకును జీవి ఆంజనేయులు కట్ చేసి అందరికి అభినందనలు తెలిపారు. వినుకొండ నియోజకవర్గం పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, మాజీ రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ దారు నాయక్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, సౌదాగర్ జానీ భాష, మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, మీసాల మురళీ కృష్ణ యాదవ్, జరపాల గోవిందు నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయూబ్ ఖాన్,తిరుమల శెట్టి బాలయ్య, మాదినేని ఆంజనేయులు, వంకాయలపాటి పేరయ్య, లగడపాటి శ్రీనివాసరావు, రాపర్ల జగ్గారావు, పత్తి పూర్ణచంద్రరావు,శివశక్తి లీలాంజన్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీవీకి కొమ్మాలపాటి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : వినుకొండ మాజీ శాసనస భ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోనుగుంట్ల ఆంజనేయులకు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ భవిష్య త్తులో అనేక ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

రమావత్ గ్రేస్ ఏంజెల్ బాయ్‌కు అభినందన

విశాలాంధ్ర-నరసరావుపేట : జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఐటి ప్రవేశ పరీక్షలో ఎస్టీ క్యాటగిరిలో ఐదవ ర్యాంకు సాధించిన వినుకొండ మండలం పాలకూరు తాండకు చెందిన రమావత్ గ్రేస్ ఏంజెల్ బాయ్‌ని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం అభినందించి జిల్లా అధికారుల సమన్వయంతో లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్ ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరింత కష్టపడి ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా మరి కొంతమందికి ఉపాధి కల్పించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయక, సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఓబుల్ నాయుడు, నవోదయం కో-ఆర్డినేటర్ సంజీవరావు, గ్రేస్ ఏంజెల్ బాయ్ తండ్రి రమవుత్ మంత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధరలకే నిత్యావసరాలు

విశాలాంధ్ర-గురజాల : నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే నిత్యావసర సరుకులు ప్రజలకు అందజేసేందుకు పట్టణంలో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ దానియేలు తెలిపారు. విక్రయించుటకు కౌంటర్లు ప్రారంభించినట్లు తహశీల్దార్ తెలిపారు.

ఘనంగా జీవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక మాజీ శాసనసభ్యులు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వినుకొండ పట్టణంలోని విష్ణుకుండి నగర్ మరియు రెడ్డి నగర్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి దేవస్థానం నందు పూజా కార్యక్రమం మహిళల చేత కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. 57 కేజీల భారీ కేకు, అల్పాహార పంపిణీ కార్యక్రమం, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విష్ణు కుండి నగర్ పార్టీ అధ్యక్షుడు చిరుమామిళ్ల కోటేశ్వరరావు, రెడ్డి నగర్ పార్టీ అధ్యక్షుడు బోడపాటి రామారావు, గన్నమనేని నారాయణరావు, ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు, యనమదల కోటేశ్వరరావు, కాసరగడ్డ అప్పారావు సహకారంతో సీనియర్ నాయకులు సోంపల్లి శ్రీనివాసరావు, గంగినేని రాఘవరావు, తాటిపల్లి శ్రీనివాసరావు, మేదరమెట్ల సునీల్, చిరుమామిళ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వినకొండ పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు గర్భిణి స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అద్దంకి నియోజ కవర్గం పరిశీలికులు, సిహెచ్ షమీమ్ ఖాన్ , రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సౌధాగర్ జానీ , పట్టణ అధ్యక్షుడు అయుబ్ ఖాన్ , సుంకర శ్రీనివాస్ రావు , సుబేద, అజీజ్ , ల్యాబ్ శీను , సల్మాన్,రజవలి బాజీ , జిమ్ జాని, ఖాజా, షరీఫ్, కనికరపు శ్రీనివాస్, రాజు, కొండలు, హమ్మద్ అలీ సుబేదార్ బాబు, బాషా, అక్బర్ బాషా, సాయి, సాంబ, ఇమ్రాన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నూజెండ్ల : పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వినుకొండ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జీవీ ఆంజనేయులు జన్మదినం పురస్కరించుకొని నూజెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీసాల మురళి యాదవ్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి తలార్లపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్ పంచిపెట్టారు. స్కూల్ ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఒంటేరు ఏడుకొండలు, గురువారెడ్డి, కిష్టం నాగమల్లేశ్వరరావు, మూతడక వీరాచారి, ఒంటేరు నాగయ్య, గడిపూడి ఏసురత్నం, బైలడుగు తులసిరామ్, ఎర్ర గొర్ల సాంబయ్య, మీసాల కృష్ణయ్య, మీసాల రమణయ్య, మీసాల పెద్దిరాజు, వెన్న అంజిరెడ్డి, జక్కిరెడ్డి గురవారెడ్డి, ఒంటేరు నాగార్జున, బైలడుగు అప్పారావు, మంద నాగరత్నం, తోమాటి భాగ్యరావు, చవాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : విలేజ్ క్లినిక్స్‌లో ఆర్ఎంపీ, పీఎంపీ లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నాయకులు పల్నాడు జిల్లా డీఎంహెచ్ఓ శోభారాణిని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్ఎంపీ, పీఎంపీ కమ్యూనిటీ పారామెడికల్ అసోసియేషన్ నాయకులు జి.జోగేశ్వరబాబు ఆధ్వర్యంలో ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నాయకులు నరసరావుపేటలోని పల్నాడు జిల్లా డిఎంహెచ్ఓ శోభారాణిని కలసి వారు ఎదుర్కుంటున్న సమస్యలను వివరించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో ఆర్ఎంపీ, పీఎంపీలు అందరికీ కమ్యూనిటీ పారామెడికల్ కోర్సు ట్రైనింగ్ ను ఇప్పించారని, రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం సమస్యలను పట్టించుకున్న నాయకుడే లేడని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం జోగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీల కుటుంబాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన విలేజ్ క్లినిక్‌ల వలన రోడ్డున పడ్డాయని, తక్షణమే విలేజ్ క్లినిక్‌లలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అసోసియేషన్ నాయకులు భాస్కర్ రెడ్డి, డీబీహెచ్‌పీఎస్ అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్, ఎస్.రమేష్‌బాబు,షేక్ మౌలాలి, నాసరయ్య, సంగీతరావు, అంకిరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకయ్య, హరిబాబు, మస్తాన్‌వలి, హనుమంతురావు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో శుక్రవారం ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యా ర్థులకు అభినందన కార్యక్ర మం జరిగింది. గత విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన రెబ్బా శ్రీనిధి సుష్మ, పిడెం ప్రత్యూషలు ట్రిపుల్ ఐటీలో ప్రవేశమునకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ మాట్లాడుతూ ఈ పాఠశాలలో పదవతరగతి చదివిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించటం అభినందనీయమని అన్నారు. ట్రిపుల్ ఐటీలో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, శేషిరెడ్డి, రామచంద్ర, సైదయ్య, ఆదిలక్ష్మీ, సునీత, పూర్ణిమ, శోభారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించడం లేదు

విశాలాంధ్ర-శావల్యాపురం: టీడీపీ సానుభూతి వార్డు సభ్యులు పంచాయతీ తీర్మానాలకు ఆమోదాలకు అడ్డుతగిలి, గ్రామ అభివృద్ధికి సహకరించడం లేదని కారుమంచి సర్పంచ్ మల్లాపరపు విశ్రాంతం అన్నారు. మండలంలోని కారుమంచి పంచాయతీ జనరల్ బాడి సమావేశం గ్రామ సచివాలయాలలో గురువారం నిర్వహించగా కొన్ని అనారోగ్య కారణాల వల్ల పంచాయతీ సమావేశాలకు హాజరు కాక పోవడంతో టిడిపి సానుభూతి వార్డు సభ్యులు నాపై నిందలు వేయడం సరికాదన్నారు. గతంలో గ్రామంలో ఉన్న అనేక అభివృద్ధి పనులకు, సమస్యల పరిష్కారానికి సమావేశాలను నిర్వహించిన సమయంలో ఒక్క ఎజెండాని కూడా ఆమోదించకపోగా ఇప్పుడు నాపై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మేము గతంలో నీటి సమస్యలపై ప్రత్యేక సమావేశం పెట్టి తీర్మానాన్ని ఆమోదించమంటే, సాకులు చెప్పి వాటిని ఆమోదించక పోగా, గ్రామంలో నీటి సమస్య ఉందని పత్రికలకు ఎక్కడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవాచేశారు.

ఛలో విజయవాడ పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు జిడిసిసి బ్యాంక్ ఆవరణలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో చలో విజయవాడ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 17న ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జీవో నెం.36ను అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలు చేయాలని అన్నారు. 2019 తర్వాత ఉద్యోగాలలో చేరిన వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్లతో ఈ కార్యక్రమము జరుగుతుందని అన్నారు. ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీల సిఇఓలు శివారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి ,వీరారెడ్డి, దీపక్ రెడ్డి, మల్లయ్య,ఐక్యవేదిక నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-రెంటచింతల: అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన "జగనన్న సురక్ష" పథకం ప్రజలకు వరం లాంటిదని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం పాలువాయి గ్రామంలో ఏర్పాటుచేసిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నూరు శాతం సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం జగనన్న సురక్ష పథకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలతో జనన,మరణ,కౌలు పత్రం,ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ నమోదులో సమస్యలువాటిని గుర్తించి గ్రామసభల్లో ఉచితంగా ఇస్తారన్నారు. తహశీల్దార్ కట్టెకోట పుల్లారావు మాట్లాడుతూ "జగనన్న సురక్ష" పథకంలో భాగంగా ఇంటి ముంగిటకే 11 రకాల సచివాలయ సేవలను ప్రభుత్వం ఎటువంటి సర్వీసు చార్జీలు లేకుండా ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు 72 వివిధ సర్టిఫికెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏఓ బోయపాటి బ్రహ్మారెడ్డి, ఈఓపీఆర్డీ సి హెచ్ రామచంద్ర రావు, ఆర్డబ్ల్యూస్ ఏఈ కొత్త నరేంద్ర రెడ్డి, సర్పంచ్ మందలపు విజయలక్ష్మి,ఎంపీటీసీ గుంటా ముకంటేశ్వర రెడ్డి, విఆర్ఓ పల్లా రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామి రెడ్డి, మందలపు హనిమి రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ నేతలతో అధికారుల సమావేశం

విశాలాంధ్ర-గురజాల : నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలతో శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం ఆర్డీవో అద్దెయ్య అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ దానియేలు తెలిపారు. ఈ సమావేశంలో ఓటర్ల తొలగింపు తదితర అంశాల గురించి రాజకీయ నాయకుల సూచనలు, సలహాలు స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, గురజాల
ఓయస్.నెం.90/2022
షేక్.ఏడుకొండలు వురఫ్ కొండలు - వాది
మరియు
గౌర్రె శ్రీనివాసరావు - ప్రతివాది

పై నెంబరు దావాను వాది నీపై నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసి ఉన్నాడు. సదరు దావా యందు పై కోర్టు వారు నీకు అనేక పర్యాయములు సమన్లు పంపించినను నీవు దావా సంగతి ఎరుక ఉండి కూడా ఉద్దేశ్యపూర్వకంగా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా దావా పెండింగ్ సంగతి నీకు తెలియ పరచమని ఆదేశించి యున్నారు. కావున తెలియజేయడమైనది నీకు సదరు వ్యాజ్యంలో కోర్టు వారి ఎదుట **ది.25-07-2023** వ తేదీన వాయిదా నీ హాజరు నిమిత్తం ఉన్నది. ఆ రోజున నీవు ఉ. **10:30** గ.కు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరయి నీకు గల అభ్యంతరములను తెలుపుకొనగలరు. లేని యెడల ఆ రోజు నీ పరోక్షమందు విచారించి దావాను తీర్మానించెదరని నీకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేది.25-07-2023
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

(కనకం ఆదినారాయణ)
వాది తరపు న్యాయవాది, గురజాల
సెల్ : 9885135746

దావా సమన్లు
మహారాజశ్రీ గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం:166/2020
బిట్వీన్:
శ్యామల వెంకట రమణ - వాది
మరియు
తెనాలి కరుణాకర రెడ్డి. - ప్రతివాది

టు,
తెనాలి కరుణాకర రెడ్డి, తండ్రి.శ్రీనివాసరెడ్డి, నివాసము: పెదగార్లపాడు గ్రామము, దాచేపల్లి మం డలం, గుంటూరు జిల్లా.(ప్రస్తుతము పల్నాడు జిల్లా).

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:20-07-2023** న ఉ. **గం.10-30 ని.**లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ తరపు అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
వాయిదా తేది: 20-07-2023
(శ్రీ కోర్టు వారి అనుమతితో)

జక్కా చెన్నకేశవరావు, వాది తరపు అడ్వకేట్, గురజాల, పల్నాడు జిల్లా,
సెల్: 9885134858

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

పురపాలక సంఘానికి అవినీతి చెదలు

- ప్రజారోగ్యాన్ని పట్టించుకోని పాలకులు
- అజెండా సాక్షిగా అభివృద్ధి అంటూ అక్రమాలు

విశాలాంధ్ర-రేపల్లె : పురపాలక సంఘంలో అభివృద్ధి పేరుతో అవినీతి రాజ్యమేలుతోంది. పట్టణ ప్రథమ పౌరురాలు నిరక్షరాస్యులు కావటంతో పాలన గాడి తప్పిందనే వాదన వినిపిస్తోంది. పాలక మండలి సభ్యులు ఎంపికై రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా పట్టణంలో వీరు చేసిన అభివృద్ధి ఏమి లేదని ప్రజలు చర్చించుకుంటు టన్నారు. అవినీతిని ప్రధాన అజెండాగా చేసుకున్న అధికారులు పాలకులు పురపాలక సంఘాన్ని సర్వనాశనం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించాల్సిన అధికారులు, పాలకులు ఆ దిశగా చర్యలు చేపట్టక పోవటం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి వస్తున్న నీటిని శుద్ధి చేసే ఫిల్టర్ బెడ్లను ఇంతవరకు మార్చక పోవటం వీరి అవినీతి పాలనకు అద్దం పడుతోంది. ఫిల్టర్ బెడ్లు మార్చకుండా చెరువులోని నీటిలో క్లోరిన్ గ్యాస్ కలిపి సరఫరా చేస్తున్నారు. దీంతో తాగునీరు మురుకులుగా తెల్లటి పురుగులు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. షాడో చైర్మన్ ఎంట్రీతో అధికారులు ఏమి చెయ్యలేని పరిస్థితిలో ఉన్నామంటూ తలలు పట్టుకుంటున్నారనేది విశ్వసనీయ వర్గాల సమాచారం. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేయక పోవటంతో రోడ్ల వెంట చెత్తకుప్పలు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తూ దుర్గంధం వెదజల్లుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు పాలక పక్ష షాడో చైర్మన్ అభివృద్ధిని విస్మరించి ధనార్జనే ధ్యేయంగా అవినీతికి పాల్పడుతున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. షాడో చైర్మన్ పాలనలో మితిమీరి జోక్యం చేసుకుంటూ, నిబంధనల మేరకు పని చెయ్యటం లేదు. తనకు అనుకూలంగా ఆదాయం తీసుకు వచ్చే అంశాలతో అజెండాలు రూపొందించుకుని కౌన్సిల్లో ఆమోదం పొందుతున్నారనే వాదనలు ఉన్నాయి. మార్చి నెలలో రూపొందించిన కౌన్సిల్ అజెండాను పరిశీలిస్తే పాలకుల అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో చెప్పవచ్చు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద తాగునీటి సప్లయ్, చలివేంద్రాల ఏర్పాటు, చేతి పంపులు, పాతవి రిపేరు చేసేందుకు, నాలుగు చోట్ల నెలరోజుల పాటు మజ్జిగ సప్లయ్ చేసేందుకు, ట్యాంకర్ల ద్వారా తాగునీటి సప్లయ్ చేసేందుకు సుమారు రూ. 30 లక్షలు మంజూరు చేశారు. అయితే వీటిలో కొన్నింటిని షాడో చర్మన్ బినామీ కాంట్రాక్టుల ద్వారా నిర్వహించాడ నేది బహిరంగ రహస్యం. చలివేంద్రాలు సక్రమంగా నిర్వహించిన దాఖలాలు లేవని ప్రజలు స్పష్టం చేశారు. హ్యాండ్ పంపుల పేరుతో రూ.5లక్షలు, హాండ్ పంపుల రిపేరు కోసం మరో రూ 5 లక్షల నిధులను అడిగేవారు లేరంటూ దోచేశారు. షాడో చైర్మన్ చేస్తున్న అరాచకం అంతా ఇంత కాదు తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలలో మూడు పంపులు వేయమని కౌన్సిలర్లు అభ్యర్థించినా వేయలేదని చెప్తున్నారు. కొత్త పంపులకు ఐదు లక్షలు పాతవి రిపేర్లకు ఐదు లక్షలు కేటాయించడంతో అజెండా సాక్షిగా అవకతవకలు జరుగుతున్నాయనే చర్చ నడు స్తోంది. ఇవే కాకుండా సెంట్రల్ లైటింగ్ బిల్లులంటూ, నెట్ బిల్లులంటూ భారీ స్థాయిలో ఇష్టానుసారంగా పురపాలక సంఘ ఆర్థిక వనరులను కొల్లగొట్టారానే విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో దోమలు విపరీ తంగా పెరిగినా ఎటువంటి నియంత్రణా చర్యలు తీసుకో లేదు. ప్రజారోగ్యానికి సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేసవికాలంలో డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను వెలికి తీసేందుకు నిధులు కేటాయించారు కానీ ఎక్కడా సిల్టు తీత పనులు చేసిన దాఖలాలు లేవని విమర్శలు ఎదురైతున్నాయి. వర్షాలు పడినప్పుడు రోడ్డుపైకి మురుగునీరు చేరి దుర్గధం వేదజల్లుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని 28 వార్డుల్లో కారోనా తరువాత ఎక్కడ బ్లీచింగ్ చల్లినపాపాన పోలేదని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నారు. పురపాలక సంఘం ఏర్పడిన తర్వాత ఇంతటి అవినీతి పాలకులను ఇంతవరకు ఎక్కడ చూడలేదని ప్రజలు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ప్రజారోగ్యానికి సంబంధించి ఏ ఒక్కటి పట్టించుకోకుండా అధికారులు పాలకపాక్షం పెద్దలు వ్యవహరించటం హేయమని ప్రజలు దుయ్యబట్టారు. పట్టణంలో ప్రజలకు సమస్యలు లేవంటూ వ్యవహరిస్తూ, అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప ప్రజల అవసరాలను తీర్చడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూన్నామని చెప్పుకుంటూ, పథకాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం జరుగుతుందే గానీ అభివృద్ధి చేయాల్సిన పట్టణాన్ని గ్రామ పంచాయతీ కంటే హీనంగా మార్చారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. షాడో చైర్మన్ పాలనలో పురపాలక సంఘంలో పారిశుధ్యం పూర్తిగా పడకేసింది. ఇప్పటికైనా పురపాలక సంఘంలో షాడో చైర్మన్ చేస్తున్న విన్యాసాలను కట్టడి చేసి ప్రజా రోగ్యాన్ని పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని పట్టణ ప్రముఖులు కోరుతున్నారు

ఆగస్టు నుంచి ఇంటి వద్దకే పోషకాహారం

– కలెక్టర్ రంజిత్ భాషా

విశాలాంధ్ర – బాపట్ల : గర్భిణులు, బాలింతలకు పోషకాహార పదార్థాలను ఆగస్టు 1వ తేదీ నుంచి ఇంటి వద్దకే అధికారులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశించారు. మహిళా, శిశు సంక్షేమశాఖ సీడీపీఓలు, సూపర్ వైజర్లతో స్థానిక కలెక్టర్ కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. చిన్నారులలో పోషణ లోపం పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ చెప్పారు. పౌష్టికాహార పదార్థాలు సక్రమంగా అందకపోవడంతోనే చిన్నారుల్లో ఎదుగుదల తక్కువగా ఉంటున్నారు. చిన్నారులలో పోషణ లోపాన్ని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. బలవర్ధకమైన ఆహార పదార్థాలు అందిస్తున్నప్పటికీ వయస్సుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు లేకపోవడంపై అధికారులను నిలదీశారు. అద్దంకి మండలంలో 34 మంది చిన్నారులు పోషణలోపానికి గురైతే కేవలం 9 మందికి పౌష్టికాహారం ఇవ్వగా 27 మందికి ఎందుకు ఇవ్వలేదని అధికారులను ప్రశ్నించారు. సిడిపివోలు సూపర్వైజర్లు నుంచి సరైన సమాధానం రాకపోవడంతో షోకాజ్ నోటీస్ జారీ చేయాలని పిడిని ఆదేశించారు. చిన్నగంజాం మండలంలో 31 మంది బాలలకు గాను కేవలం 20 మందికి సంపూర్ణ పోషణ ఇవ్వగా 66 శాతం లక్ష్యాలు చేరుకోవడంపై అధికారులను నిలదీశారు. బాపట్ల మండలంలో 21 మందిలో ఏడుగురికి అందలేకపోవడం, పర్చూరులో 64 శాతం నమోదు కావడంపై ఆరా తీశారు. సంపూర్ణ పోషణ ప్రతి హక్కుదారుడికి ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో వారికి అందించలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. లోపాలను సవరించుకుని చిత్తశుద్ధితో పనిచేయాలని, లబ్ధిదారులైన వారికి సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.అంగన్ వాడి కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలకు ఇకనుంచి టేక్ హెూమ్ రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. జిల్లాలో 15,1970 మంది గర్భిణులు, బాలింతలు ఉన్నారన్నారు. వారందరికీ పౌష్టికాహారం పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసుకోవాలన్నారు. పంపిణీ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చిన్నారుల ఆధార నమోదు ప్రక్రియ 15 మండలాలలో తక్కువగా ఉండడంపై ప్రాజెక్టుల వారీగా ఆయన సమీక్షించారు. సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, సీడీపీఓలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని కురప్పాలేనికి చెందిన పాలేరు అంజమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని కారంచేడులోని విశ్వమిత్ర వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం పర్చూరు నియోజకవర్గ యాదవ జేఏసీ కన్వీనర్, అంజమ్మ కుమారుడు పాలేరు నాగరాజు వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధుల అనుభవాలు సమాజానికి అవసరమని నాగరాజు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు కర్నేటి శ్రీదేవివర్మ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రఘువీరవర్మ, శ్రీనివాసరావు, కృష్ణసింహవర్మ, నాగేశ్వరరావు, వృద్ధులు ఉన్నారు.

రైతుల దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర-పర్చూరు: గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొగించాలని గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన దీక్షకు శుక్రవారం సీపీఐ(ఎంఎల్)రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ బాషా సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని, లేనిచో రానున్న ఎన్నికలలో ప్రజలు, రైతులు గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. పెదనం దిపాడులో 15న జరిగే బంద్‌కు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించక పోవటం చోచనీయమని, సిఎం జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మహ్మద్ బాషా గుర్తు చేశారు.

మంగళగిరికి తరలివెళ్లిన మహిళలు

విశాలాంధ్ర-పర్చూరు: బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదే శాల మేరకు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహాశక్తి ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం మండలం నుంచి మహిళలు తరలివెళ్లారు.

చంద్రాయన్-3 విజయవంతంపై హర్షం

విశాలాంధ్ర-చీరాల: ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసిన చంద్రాయన్-3 విజయవంతమవ్వడం భారతీయులందరు గర్వించదగిన విషయమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. భారతీయులు చంద్రునిపై మరింత అధ్యయనం చేయడానికి ఈ ప్రయోగం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ ప్రయోగం విజయవంతమైనందుకు జన విజ్ఞాన వేదిక హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-బల్లికురవ : గుంటూరులోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారితో ఆదివారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన బల్లికురువ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్.ఎం.పి తోట వెంకటనరసయ్య తెలిపారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండె,నరాలు,మెదడు,వెన్నెముక మొదలగు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామ ప్రజలు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పీఎం కిసాన్ ఈకెవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి; నెలాఖరులోగా ప్రధానమంత్రి కిసాన్ ఈకెవైసీ చేయించుకోవా లని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు. ఉద్యానవన శాఖ అధికా రిణి దీప్తి మాట్లాడుతూ కూరగాయలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఈ.ఓ కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-యద్దనపూడి: ముద్దన హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లక్ష్మీ సుమకు నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చిందని ప్రధానోపాధ్యాయులు దేవేంద్రరావు తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఆరేళ్ళ బిటెక్ సమీకృతస్ కోర్సుకు ప్రవేశ అర్హత పొందిన పోలూరు లక్ష్మీసుమ నాగార్జున సాగర్ ఏపీఆర్ జెసిలో సీటు సాధించిన ఉలాస ప్రశాంత్ కుమార్‌ను పి.లక్ష్మీసుమను పాఠశాల సిబ్బందిని ఇద్దరు ఎంఈఓలు పుల్లెల సుబ్రహ్మణ్యేరరావు, గోపీలు, ప్రధానోపాధ్యాయులు, రావి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

టిడ్కో గృహాల సాధనకై ఉద్యమించాలి

విశాలాంధ్ర-రేపల్లె : టిడ్కో గృహాలను సాధించుకునేందుకు లబ్ధిదారులు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టిముక్కల బాలాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం రేపల్లె పట్టణంలోని ఏడో వార్డులో జరిగిన లబ్ధిదారుల సమావేశంలో

ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్స రాలుగా నిలిచి పోయిన టిడ్కో గృహ నిర్మాణ పనులను ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. సొంత గృహం ఏర్పడుతుందన్న ఆశతో వేలాది రూపాయలు అప్పులు చేసి ప్రభుత్వానికి చెల్లించటం జరిగిందని బాలాజీ తెలిపారు. (వారం రోజుల్లో టిడ్కో గ్రహాల నిర్మాణ పనులు చేపట్టిన పక్షంలో లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు బాలాజీ తెలిపారు. అనంతరం టిడ్కో లబ్ధిదారులతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన కమిటీ ఏర్పాటుటిడ్కో గృహాలను సాధించు కునేందుకు లబ్ధిదారులతో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.నూతన కమిటీ కన్వీనర్ గా దాసరి సాంబశివరావు, కన్వీనర్ గా పాలపర్తి శ్రీరామ, పార్వతి, మరో 9 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని బాలాజీ తెలిపారు.

గిరిజన కుటుంబాలకు నిత్యాసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర – బాపట్ల రూరల్ : మండలంలోని సూర్యలంక తీరంలో నిరాశ్రయులైన గిరిజనులకుసహృదయ ఫౌండేషన్ సహకారంతో మరి ఇక్కడున్న సుమారుగా 20 బాధ్యత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించారు. ఎటువంటి సమాచారం లేకుండా ఇల్లు తొలగించిన వారికి తక్షణమే స్థలాలు చూపించి ఇల్లు నిర్మించాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య అన్నారు. గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు.

'జగనన్న సురక్ష'తో సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-బల్లికురవ: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలన్నిటికీ త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పు మాగులూరు కొప్పెరపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైతన్య పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ సాంకేతిక కారణాలవల్ల చిన్న చిన్న సమస్యలతో సంక్షేమ పథకాలు అందని వారు జగనన్న సురక్ష పథకం ద్వారా సమస్యలు పరిష్కరించుకొని అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా మరొకసారి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య,బాపట్ల పార్లమెంటు యూత్ అధ్యక్షులు కల్లి ఆంజనేయ ప్రసాద్ రెడ్డి, సర్పంచులు బందారు వెంకాయమ్మ గురవయ్య, పసుమర్తి మహాలక్ష్మమ్మ, తహసీల్దార్ రవిబాబు, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు,మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్విపి కుమారి,మండల కోఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, జేసిఎస్ మండల ఇన్చార్జి టి నరేష్,పంచాయతీ కార్యదర్శులు అనీలు,వీఆర్వో శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా కమిటీ సమావేశం

విశాలాంధ్ర-వేటపాలెం: మండలంలోని రామన్నపేట-2 రైతుభరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్పిపి ఉన్ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో జరిగే ప్రతి కార్యక్రమంలో రైతులకు అండగా ఉంటామని రాబోయే పొలంబడి కార్యక్రమంలో పాల్గొంటామని చెప్పడం జరిగినది అలాగే రైతులకు ఉన్న సమస్యలన్నీ నేరుగా తెలుసుకుంటామని వాటిని పరిష్కరిస్తామని పేర్కొనడం జరిగినది. మండలంలో ఉన్న అధికారులు వారి వారి డిపార్ట్మెంట్ ఆక్టివిటీస్ గురించి చర్చించారు. అలాగే కమిటి సభ్యులుపాల్గొని వారి గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు సమావేశంలో చర్చించిమండల స్థాయి లో చర్చించిన వివిధ అంశాలను జిల్లా స్థాయి కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ మత్స్య సంచాలకులు కృష్ణ కిషోర్, తహతసీల్దార్ అశోక్ వర్ధన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శర్మ,మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే జగనన్నసురక్ష

విశాలాంధ్ర-మార్టూరు: గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేయడానికి ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ బాబు అన్నారు.మండలంలోని రాజుపాలెం గ్రామంలో శుక్రవారం పంచాయతీ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సంబంధించిన 700 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఎంసీ మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ బాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందని రాజకీయ లేదా ఇతర కారణాలతో అర్హులెవ్వరికి సంక్షేమ పథకాలు ఆపడం జరగలేదని ప్రభుత్వ నిబంధన ప్రకారం కొంతమందికి పథకాలు అందలేదని అటువంటివారు మరల దరఖాస్తు చేసుకునేందుకు జగనన్న సురక్ష ద్వారా సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా శాంతి బాబు నాయక్ స్పెషల్ ఆఫీసర్ ఆర్ వి శ్రీనివాసరావు తహసిల్దార్ సురేష్ బాబు ఈ ఓ ఆర్ డి సుబ్బారావు మాజీ సర్పంచ్ జాష్టి గోపాలకృష్ణ సర్పంచ్ జి.కోటమ్మ ఎంపీటీసీ జాష్టి హేమలత పంచాయతీ కార్యదర్శి బి లక్ష్మి గణేష్ కాశియ్య వీఆర్వో అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు : గొట్టిపాటి

విశాలాంధ్ర-బల్లికురవ : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం సంతమాగులూరు అద్దరోడ్లోని ఎమ్మెల్యే అతిథి గృహంలో కొనిదెన, గంగపాలెం, మల్లాయపాలెం,కొప్పురపాలెం, ఉప్పు మాగులూరు, కోటవారిపాలెం, సోమవరపాడు గ్రామాల తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గొట్టిపాటి మాట్లాడుతూ కుటుంబ సాధికారక సారధుల, ఓటరు పేజీ నేస్తం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఓటర్ జాబితాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రం విడిపోయిన అనంతరం లోటు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నిలిపి నవ్యాంధ్ర నిర్మాణం కోసం చంద్రబాబు నాయుడు విశేషంగా కృషి చేశారన్నారు. 2019 ఎన్నికలలో ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనతో ప్రజలు విసగిత్తిపోయారన్నారు.

నేడు వాహనాల వేలం పాట

విశాలాంధ్ర – నిజాంపట్నం : వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 15వ తేదీన శనివారం ఉదయం 10:30 గంటలకు నగరంలోని స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ నందు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు నగరం సెబ్ సీఐ దేవర శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి 18 ద్విచక్ర వాహనాలకు, 1 ఆటోకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో పాల్గొని తమకు నచ్చిన వాహనాన్ని కైవసం చేసుకోగలరని ఆయన తెలియజేశారు.

వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం

– ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర-బాపట్ల రూరల్ : వైసిపి పాలనలో సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పట్టణంలోని 11వ వార్డులో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ కుల మతాలుగాతీతంగా పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే చెందుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలన్నారు.అంతరం ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకున్న వారికి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాగిత ఎర్రయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ

విశాలాంధ్ర – బాపట్ల : పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఎస్పీ వర్కులు జిందాల్ తెలిపారు. జే పంగులూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండె పోటుతో మరణించిన హెడ్

కానిస్టేబుల్ జీ.కిరణ్ కుమార్ సతీమణి కనికరమ్మకు శుక్రవారం అడిషనల్ కార్పస్ ఫండ్, ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్ లను అందజేశారు. జిల్లా ఎస్పీ పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధా కరమన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.పీ.ఓ బి.సెక్షన్ సూపర్డెంట్ కే.రాధిక పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు ప్రజల వద్దకే

విశాలాంధ్ర-అద్దంకి ; జగనన్న ప్రభుత్వం అన్ని సేవలను ప్రజల వద్దకే తీసుకువచ్చిందని, సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని సర్వీసులను ఉచితంగా నిర్ధిత సమయంలోనే లబ్దిదారులకు అందజేస్తుందని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం అద్దంకి మున్సిపల్ కార్యాలయం వద్ద గుంజి వారిపాలెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 11రకాల సర్టిఫికెట్లను అన్ని వర్గాల వారికి ఉచితంగా ఇస్తుందన్నారు. 571మందికి ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ దేసు పద్మేష్, వైస్‌చైర్మన్-2 కన్నెబోయిన అనంతలక్ష్మీ, కమీషనర్ శ్రీనివాసులు, వార్డు కౌన్సిలర్ గుంటూరు విజయలక్ష్మీ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మంగళగిరికి తరలివెళ్లిన మహిళలు

విశాలాంధ్ర-యద్దనపూడి: మహాశక్తి కార్యక్రమ ప్రారంభోత్సవానికి యద్దనపూడి మండలం నుంచి మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు ఉప్పుటూరి రమాదేవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహాశక్తి పథకం ద్వారా ప్రవేశ పెట్టిన పథకాలు ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా అని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పథకాలు అమలు చేస్తారని రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టిడిపి మండల మహిళా నేతలు తరలి వెళ్లారు.

విశాలాంధ్ర – చీరాల రూరల్ : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహాశక్తి కార్యక్రమాన్ని కేంద్ర కార్యాలయంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సందర్భంగా చీరాల నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు ఆ కార్యక్రమంలో పాల్గొనడానికి తరలి వెళ్లారు. చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య ఆధ్వర్యంలో వివిధ వాహనాల్లో మహిళలు బయలుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేకంగా మహాశక్తి కోసం ఏర్పాటు చేసిన వాహనాలను చంద్రబాబు నాయుడు జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. మహిళా అభ్యున్నతి కోసం తెదేపా మ్యానిఫెస్టోలో ప్రకటించిన మహా శక్తి పథకాలకు విశేష ఆదరణ లభిస్తున్నదన్నారు. ప్రజలు తమ భవిష్యత్తు కోసం తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకుని రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెదేపా మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ సమస్యలపై సంప్రదించాలి

విశాలాంధ్ర – చీరాల రూరల్ : రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాపూరి రమణారెడ్డి అన్నారు. మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. పర్యవేక్షణ అధికారిగా సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ఎఫ్రాయిమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో వివిధ పథకాల అమలు గురించి వివరించారు. భూసారం పెంచేందుకు ఖరీఫ్ సీజనులో పచ్చిరొట్ట పైర్ల విత్తనాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో అద్దె ప్రాతిపదికన పనిముట్లను అతి తక్కువ అద్దెతో రైతులు పొందవొచ్చని అన్నారు. కౌలు సాగు చేయు రైతులు సిసి ఆర్ సీ కార్డులు పొంది క్రాప్ ఇన్సూరెన్స్, పండించిన పంటను రైతు భరోసా కేంద్రంలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్ముకోవొచ్చని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ పరంగా రైతులు ఎదుర్కొనే సమస్యల గురించి బోర్డ్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చీరాల ఏఓ ఐ సుమతి, డ్రైనేజీ ఏఈ పవన్, ఇరిగేషన్ ఏఈ సంధ్య,బోర్డ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.:

కుందేరు భూములలో పేదలకు ఇళ్లు ఇవ్వండి

విశాలాంధ్ర-చీరాల: కుందేరులో నీరు పారేలాగ అభివృద్ధి చేసి మిగులు భూములను ఇల్లు లేని పేదలకు పట్టాలు ఇవ్వాలని, కబ్జాలను తొలగించి కుందేరు ఇరువైపులా వాల్స్ నిర్మించిన తరువాతనే అభివృద్ధి పనులు చేపట్టాలని కుందేరు పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. కుందేరు పరిరక్షణ,డ్రైనేజీల సమస్యలపై అఖిలపక్షాలు ప్రజాసంఘాల పోరాట కమిటీ సమావేశమై సోమవారం బాపట్ల కలెక్టరేటు ముందు ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. కుందేరు ఆక్రమణలు తొలగించి, ఇరువైపులా గోడలు నిర్మించి మిగులు భూములను పేదలకు ఇవ్వాలనే డిమాండ్లతో అఖిలపక్షాలు ప్రజాసంఘాలు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించాలని అన్నారు. ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం, జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ శీలం వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు బాబురావు, లింగం జయరాజు, బీసీ సంఘం నాయకులు నాయకులు ఎం వెంకటేశ్వర్లు, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, దళిత సంఘాల నాయకులు ఏసు, కర్రెద్దుల శేఖర్ బాబు, రామేశ్వరం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష



విశాలాంధ్ర-వేమూరు : ప్రజలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని జడ్పిటిసి సభ్యురాలు గాజుల హేమలత తెలియజేశారు, జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని చావలి,చదలవాడ, గ్రామాల్లో సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ప్రజలను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించింది అన్నారు ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు తెలుసుకోవడం ద్వారా అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే అట్టి వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చావలి గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు, చదలవాడ గ్రామ సర్పంచ్ రమేష్, కాకర్లమూడి గ్రామ సర్పంచ్ బొల్లి ముంత గంగాజలం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, దాది సుబ్బారావు పిఏసిఎస్ అధ్యక్షులు గాజులు భాను ప్రకాష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, గోపాలం రాము కెప్టెన్ శీను చదలవాడ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు